ప్రేమానుభవం

సి.నరసింహారావు

యువతీయువకుల్లో సమగ్ర లైంగికావగాహన కలిగిస్తూ, సాధారణ లైంగికానందాన్ని అపూర్వ అనుభవంగా మార్చివేసే అత్యంత శక్తివంతమైన గ్రంథం

Premanubhavam

(Psychology of youth, sexual behaviour and sexual deviations)

Challagulla Narasimha Rao

Price : US $10

First Edition: **May, 2008**

Publishers:

Nani International

408, Vijaya Towers, Shanthi Nagar, **Hyderabad-500 028,**
Ph: (040) 66665146, 23313224, 98661 81388, 94400 55475.

Website: www.narasimharao.com

Printed at
ANUPAMA PRINTERS,126,Shanthi Nagar,**Hyderabad- 500028.**

Copies available at all branches of
Visalandhra Book House

ప్రేమభావనలు

అంతరంగ శోధన ... 6

తెలుగుభాషా వికాస వీచిక ...10

జీవన మాధుర్యం ...13

01. యవ్వన ప్రాంగణంలో ప్రేమ భావన ఎలా జనిస్తుంది? ...14
02. తొలి ప్రేమానుభూతిని ఎలా అర్థం చేసుకోవాలి? ...23
03. ప్రేమను తప్పుగా ఎందుకు అర్థం చేసుకొంటారు? ...29
04. క్రొత్తగాయవ్వనం పొందిన యువతుల ప్రవర్తననెలా అర్థంచేసుకోవాలి? ...36
05. స్వైరకల్పనలు ఎలా వుంటాయి? ...45
06. లైంగిక కల్పనలు మదిలో ఎలా,ఎందుకు చెలరేగుతాయి? ...51
07. లైంగిక ఆనందం పొందడంలో స్త్రీలకు,మగవారికి మధ్య తేడాలేమిటి? ...60
08. స్త్రీ పురుషుల లైంగిక స్వభావం ఎన్ని రకాలుగా వుంటుంది? ...64
09. తొలిలైంగిక అనుభవంకోసం తపించే మగవారిభయాలు ఎలావుంటాయి? ...73
10. స్త్రీలలో లైంగిక ధోరణులు ఎలా వ్యక్తం అవుతుంటాయి? ...77
11. స్వయం మైధునం లైంగిక పటుత్వాన్ని పెంపొందించుతుంది ...81
12. బ్రహ్మచారులు ఎదుర్కొనే లైంగిక సమస్యలు ఏమిటి? ...92
13. యువకులు వ్యభిచారిణుల వద్దకు ఎందుకు వెళతారు? ...100
14. భార్యభర్తల మధ్య లైంగిక సఖ్యత ఎలా సాధ్యమౌతుంది ? ...106

అనురాగబంధం... 109

15. దాంపత్యంలో తొలి లైంగికానుభవాలను ఎలా రూపొందించుకోవాలి ? ...110
16. నూతన దంపతులు గుర్తించాల్సిన అంశాలేమిటి? ...114
17. ప్రేమభావన బలంగా వుంటే లైంగిక సమస్యలేవీ దరిజేరవు ...118
18. స్త్రీల లైంగికస్వభావం తమకు భిన్నమైనదని మగవారు గుర్తించాలి ...121
19. అపూర్వ ప్రేమికుని పాత్రలో భర్త ...125
20. దంపతుల మధ్య లైంగిక ఆకర్షణ క్షీణించకుండా కాపాడుకోవడమెలా? ...131
21. దాంపత్యజీవితం సంతోషంగా సాగడానికై లైంగికఆనందమే ప్రధానంకాదు...137
22. యవ్వనవంతులైన భర్తలలో లైంగికఆసక్తి ఎందుకు క్షీణిస్తుంది? ...142
23. లైంగిక శక్తి క్షీణించిందని భర్త మధనపడుతుంటే, భార్య సరిచేయగలదు ...148
24. నూతన లైంగికానుభవానికై మగవారు తపించిపోవడానికి కారణమేమిటి? ...151
25. వివాహితులు ఎందువలన అక్రమ సంబంధాలు నెలకొల్పుకొంటారు? ...157
26. అక్రమసంబంధాలు దాంపత్యంలో సంక్షోభాలను ఎలా సృష్టిస్తాయి ? ...166

మైధున నిర్వేదం..173

27. మగవారి లైంగికపటుత్వాన్ని దెబ్బతీసే అంశాలేమిటి? ...174
28. ఎటువంటి ఆలోచనాధోరణులు లైంగిక పటుత్వాన్ని క్రుంగదీస్తాయి ? ...179

29. భర్తల లైంగిక అసమర్థతను భార్యలెలా వైదొలగించగలరు? ...185
30. లైంగిక పటుత్వాన్ని తిరిగి పునరుద్ధరించుకోవడం ఎలా? ...191
31. స్త్రీలను వేధించే జడత్వం లక్షణాలేమిటి ? ...199
32. స్త్రీలను జడత్వం ఎందుకు ఆవహిస్తుంది ? ...202
33. స్త్రీలుమైథునంలో పాల్గొన్న ప్రతిసారీ ఎందువలన అంగజం పొందలేరు? ...208
34. స్త్రీలు పతాకస్థాయిలో సంపూర్ణ ఆనందం పొందడమెలా ? ...216
35. భర్తతో మైథునంలో అంగజం పొందలేని భార్య ఏం చేయాలి? ...223
36. స్త్రీలు జడత్వానికి ఎందుకు లోనవుతారు?దీనిని ఎలా వదిలించుకోవాలి? ...228
37. లైంగిక సమస్యలను వైదొలగించుకొనే మార్గాలేమిటి? ...248

లైంగిక అనాచారాలు...251

38. లైంగిక అనాచారమంటే ఏమిటి? ...252
39. లైంగిక అనాచారాలు ఎలా మొదలవుతాయి? ...255
40. లైంగికాపరాధ భావన ఎలా మొదలవుతుంది? ...261
41. కంతల్లోనుండి దొంగచాటుగా చూడడాన్ని ఏమంటారు? ...267
42. వోయర్లు కావడానికి కారణాలేమిటి? ...270
43. ఎగ్జిబిషనిజం అంటే ఏమిటి? ...273
44. ఎగ్జిబిషనిజానికి పురికొల్పే కారణాలు, ప్రభావాలు ఏవి? ...276
45. హింసతో లైంగికోద్రేకం పొందడం ఎందువలన? ...281
46. స్త్రీలను చెరచబోయేవారి ప్రవృత్తి ఎలా వుంటుంది? ...294
47. మానభంగం చేయబడిన స్త్రీల మనోభావాలెలా వుంటాయి ...301
48. యువతులమధ్య లైంగికానుబంధం చోటుచేసుకోవడానికి కారణాలేమిటి? ...303
49. హోమో సెక్సుయల్స్ ఎవరు? వారి ప్రవర్తన ఎలా వుంటుంది? ...315
50. హోమో సెక్సుయల్స్‌గా మారడానికి దోహదం చేసేకారణాలేమిటి? ...318
51. హోమో సెక్సుయల్ వివరించే ఆత్మకథ ! ...321
52. హోమో సెక్సుయల్స్‌పై ఏయే ప్రభావాలు పనిచేస్తుంటాయి ? ...325
53. ఫెటిషిజం అంటే ఏమిటి? ...330
54. ఫెటిషిస్టుల విచిత్ర ప్రపంచం! వారి విడ్డూరమైన ప్రవర్తన!! ...333
55. ఫెటిషిస్టులుగా మారడానికి ఏయే కారణాలు త్రోవతీస్తాయి? ...336
56. మగవారుస్త్రీలదుస్తులు,స్త్రీలుమగవారి దుస్తులుధరించడానికికారణమేమిటి?..340
57. ఏయే కారణాలు, ప్రభావాలు ట్రాన్స్‌వెస్టిజానికి త్రోవతీస్తాయి? ...343
58. పెడోఫీలియా అంటే ఏమిటి? ...352
59. పిల్లల్ని చెరచడానికి ప్రయత్నించే వారిలో ఏ యే తేడాలుంటాయి? ...355
60. ఫెడోఫీలియాకు లోనుచేసే కారణాలు,ప్రభావాలు ఏమిటి? ...358

ప్రధాన పరిశీలిత గ్రంథాలు 368

అంతరంగ శోధన

స్త్రీల మనోభావాలను, వారిలో కలిగే ప్రేరణలు, స్పందనల తీరును అవగతం చేసుకోవడం మగవారికి ఎన్నటికి సాధ్యంకాదు. అలాగే మగవారిలో కలిగే భావసంచయాన్ని, వారి లైంగిక దృష్టిని, అతి బలీయమైన ప్రేరణలను ఆర్థం చేసు కోవడం ఏ స్త్రీకి ఎన్నటికి సాధ్యపడదు. అదే సమయంలో ప్రతి స్త్రీకూడా, మగవారి లైంగిక భావనలుకూడా, తన లైంగిక భావనలనే పోలివుంటాయని, అందుకే వారి లైంగిక ప్రవర్తనకూడా తన ప్రవర్తన లాగే వుండాలని ఆశించుతుంది. వారి ప్రవర్తన తాను ఆశించినదానికి భిన్నంగా వుండడంచూసి నివ్వెరపోతుంది. మగవారివి, స్త్రీలవి రెండు భిన్నరకాల లైంగిక ప్రవృత్తులని గుర్తించకలిగినప్పుడే ఎదుటివారి లైంగిక ప్రవర్తనను అవగతం చేసుకోగల అవకాశం ఏర్పడుతుంది.

విపరీత సంతోనోత్పత్తిద్వారా తనజాతి మనుగడను కాపాడుకోవడానికి ప్రతిజీవి నిరంతరం పోరాటం సల్పుతుంది. మానవులుకూడా ఇందుకు భిన్నంకాదు. అధిక సంతానోత్పత్తి కలిగించే ఆరాటం సృష్టిధర్మం. అంటే మన జన్యువులే, అధిక సంతానోత్పత్తి కలిగించే ప్రవర్తనను మనలో ప్రేరేపిస్తాయి. ఈ ప్రవర్తన మగవారిలోఎలా రూపుదిద్దు కొంటుంది? వారిలో విచ్చలవిడిగా, విశృంఖలంగా, అతిబలీయంగా లైంగిక ప్రేరణలు చెలరేగుతుంటాయి. గర్భం ధరించే యోగ్యతవున్న ప్రతిస్త్రీతో రమించాలన్న ఆరాటం వారిలో నిరంతరం చెలరేగుతుంటుంది. స్త్రీలల్లో గర్భం ధరించగల యవ్వనపు పొంకం మగవారిలో లైంగిక ప్రేరణలను ఉద్ధృతంచేస్తుంది. వీలయినంత మంది స్త్రీలకు గర్భం కలిగించి, తన జాతిని కాపాడు కోవడానికి అనువుగా మగవారందరిలోను స్త్రీ లందరిపట్లా లైంగిక భావనలు చెలరేగడం, జన్యునిర్దేశిత సృష్టిధర్మం. అందుకే యవ్వనకాంతులీనే స్త్రీల శరీరంలోని అణువణువూ మగవారికి అత్యంత ఆకర్షణీ యంగా కనిపిస్తుంది. సాన్నిహిత్యం కోసం, ఒక స్పర్శకోసం మగవారు తపించి పోతుంటారు. జన్యునిర్దేశానికి అనుగుణంగా మగవారి శరీరంలో ఎప్పటికప్పుడు విడుదలయ్యే హార్మోన్లు, ఇతర రసాయినాలు లైంగికానుభవం కోసం వారు తపించి పోయేలా చేస్తాయి. ఈ లైంగిక ఆరాటానికి పరాకాష్టగా, వారిలో మైధున ఫలితంగా కలిగే అంగజం ఒక అపూర్వ అనుభవాన్ని, తన్మయత్వాన్ని కలిగించుతుంది. తనివితీరని ఈ అనుభవం తిరిగి వారిని మైధునానుభవం కోసం పురికొల్పుతుంది.

ఆదిమ సమాజంలో, అంటే కేవలం పదివేల సంవత్సరాల క్రితంవరకు మగవారందరూ తమకు లభ్యమైన ప్రతి స్త్రీతోను లైంగికానుభవం పొందడం సహజ మైన ప్రక్రియగా కొనసాగింది. వీలయినంతటి సంతానాన్ని పొందడం, ఆయా తెగల

మనుగడకు అవసరమయ్యింది. ఆ చీకటి రోజుల్లో ప్రతి స్త్రీ రజస్వలకాగానే వరుసగా గర్భాలు ధరించడం, ఏదో ఒక ప్రసవ సమయంలో వ్యాధులబారిన పడి మరణించడం సహజంగా జరిగిపోయేది. క్రమంగా ఆదిమ సమాజం, నాగరిక సమాజంగా రూపుదిద్దు కోవడం ప్రారంభమయ్యింది. గుహలలో తలదాచుకొని వేటద్వారా ఆహారాన్ని సమ కూర్చుకున్న మానవజాతి మైదాన ప్రాంతాలకు తరలివెళ్ళి, కొన్ని జంతువులను మచ్చిక చేసుకొని, స్వంతంగా ఆహారధాన్యాలను పండించడం ప్రారంభించిన తరువాత మానవ జాతి తొలిసారిగా కుటుంబ వ్యవస్థను నెలకొల్పుకొంది. మానవజాతి జీవన విధానం సమూల పరివర్తనకు లోనయ్యింది. ఈ పరిణామ క్రమంలో కొత్తగా ఏర్పడిన జీవన విధానానికి అనుగుణంగా మానవప్రవృత్తి, ఆలోచనా క్రమం తీవ్రమైన మార్పుకు లోనయ్యింది. మన ఆలోచనలకనుగుణంగా మన శరీరంలోని రసాయన ప్రక్రియలు తక్షణమే మారిపోవు. మన అలోచనలకనుగుణంగా మన శరీరంలో చోటుచేసుకొనే కొన్నిరకాల రసాయినిక ప్రక్రియలను మాత్రమే ఆలోచనలను మార్చుకోవడం ద్వారా నియంత్రించుకోవచ్చు. ఉదాహరణకు, భయాందోళనలకు లోనుకాకుండా వుంటే, ఆ మనోభావనలు ప్రేరేపించే రసాయినాలు విడుదలకావు. ఇందుకు భిన్నంగా జన్యు ప్రేరేపితమైన రసాయిన ప్రక్రియ మన శరీరాల్లో అతి బలీయమైన రీతిలో కొనసాగు తుంటుంది. మన ఆలోచనలమూలంగా ఆ ప్రక్రియను కొంతవరకు నియంత్రించు కోవడం సాధ్యపడుతుందే తప్ప, దాని దిశను మార్చడం సాధ్యంకాదు.

నిరంతరం లైంగికానుభవంకోసం తపించిపోతుండే మగవారు, గర్భం ధరించగల శరీరనిర్మాణం వున్న ప్రతి స్త్రీ పట్ల కలిగే లైంగిక వాంఛలను ఎప్పటికప్పుడు అదుపుచేసుకొంటూ, తమ లైంగిక ఉధృతిని ఒక స్త్రీకి, అంటే తమ భార్యకు మాత్రమే పరిమితం చేయడానికి ఇప్పుడు శాయశక్తులా ప్రయత్నించడం నాగరిక పరిణామ క్రమంలో చోటుచేసుకొన్న ఒక అద్భుత విశేషం. విచ్చలవిడిగా సాగే లైంగికవాంఛలను క్రమబద్ధం చేసుకోవడం మగవారికి ఒక సామాజిక అవసరంగా పరిణమించింది. ఇదే సమయంలో తమలో పరిమితమైన రీతిలో కలిగే లైంగిక స్పందనలను విస్తృత పరచుకోవడం, మానవ పరిణామ క్రమంలో స్త్రీలకు ఒక అవసరంగా మారింది.

మైధున ఫలితంగా లభించే అంగజం మగవారికి ఒక అపూర్వ అనందాన్ని కలిగిస్తుంది. అంతేకాదు. అంగజంపొందే సమయంలో వెలువడే వీర్యం సంతానోత్పత్తికి త్రోవతీస్తుంది. మగవారికి కలిగే అంగజానికి సృష్టిలో ఒకఖచ్చితమైన ప్రయోజనం, ప్రాధాన్యతవున్నాయి. అందుకే మైధునంలో పాల్గొన్న ప్రతిసారి మగవారికి విధిగా బలమైన అంగజం లభించి తీరుతుంది. ఇదే సమయంలో స్త్రీలు పొందే లైంగిక ఆనందానికి సృష్టిలో ఎటువంటి ప్రాధాన్యతలేదు. వారు అంగజం పొందినా, పొందక పోయినా గర్భం ధరించవచ్చు. మొత్తం జంతుకోటిలో, గర్భం ధరించడానికి శరీరం సిద్ధపడిన సమయంలోనే ఆడ జంతువులు లైంగిక సమాగానికి సిద్ధపడతాయి. ఇతర సమయాల్లో వాటిలో ఎటువంటి లైంగిక స్పందనలు కలుగవు. ఈ తీరుకు భిన్నంగా

స్త్రీల లైంగిక ప్రవృత్తి సమూలంగా పరిణామం చెందింది. యవ్వనవతులైన స్త్రీలందరి పట్లా ఆకర్షితులవుతూ, ఎప్పుడయినా ఎక్కడయినా, ఎవరితోనయినా రమించడానికి తపించిపోయే మగ ప్రవృత్తిని మచ్చిక చేసుకొని, వారి లైంగిక ప్రవర్తనను కుటుంబ పరిధిలో నియంత్రించడం ఆడవారికి ఒక అవసరంగా రూపొందింది. ఈ కారణంగానే, స్త్రీలకు ఎప్పుడంటే అప్పుడు, గర్భం ధరించడంతో నిమిత్తంలేకుండా మైథునంలో పాల్గొనగల లైంగిక శక్తి అలవడింది.

మైథునంలో పాల్గొని స్కలించడం మగవారిలో జన్యునిర్దేశిత ప్రక్రియ. కాని స్త్రీలల్లో ఎప్పుడు పడితే అప్పుడు మైథునంలో పాల్గొనడం వెనుక జన్యువుల నిర్దేశన ఏదిలేదు. అందుకే లైంగిక స్పందనలు మగవారిలో కలిగినంతటి తీవ్రంగా, బలంగా స్త్రీలల్లో కలుగవు. మగవారి లైంగికవాంఛ కేవలం మైథునంపై కేంద్రీకృతం అవుతుంది. స్త్రీల లైంగికవాంఛ మగవారితో సాన్నిహిత్యంనుండి, సమాగం వరకూ విస్తరించుకు వుంటుంది. ఆడ, మగల లైంగిక ప్రవృత్తి ఎంతో భిన్నంగా, విలక్షణంగా వున్నా ఒకరి కనుగుణంగా మరొకరు ఆలోచించగల, అలా ప్రవర్తించగల లైంగిక సఖ్యతను ఏర్పరచు కోవడం, పరిణామ క్రమంలో సాధ్యపడింది. ఫలితంగా కొన్ని దశాబ్దాలపాటు, ప్రతి రోజూ మైథునానందం పొందగల అద్భుత లైంగిక శక్తి మొత్తం జీవకోటిలో మానవు లకు మాత్రమే ఏర్పడింది. నాగరికతా వికాసానికి ముందు సంతానోత్పత్తికి, రుతు ప్రభావాలకు మాత్రమే పరిమితమైన లైంగికశక్తి, మానవ పరిణామక్రమంలో అతి విస్తృతంగా రూపొందింది. కుటుంబ వ్యవస్థ మనుగడకు అనుగుణంగా స్త్రీల లైంగిక ప్రవృత్తి పరిణామంచెందడం, మగవారి లైంగిక ఉద్ధృతి కట్టడికావడం, మానవజాతి సుదీర్ఘయానంలో ఒక అద్భుత విశేషం.

మన శరీర నిర్మాణాన్ని, శరీరంలో విడుదలయ్యే రసాయినాల స్వభావాన్ని అవగతం చేసుకొన్న తరువాత, మనకు మన జీవననాణ్యతను ఎప్పటికప్పుడు మెరుగు పరచుకోగల అవకాశం లభిస్తోంది. ఆ కారణంగానే, జంతుజాలంలో లైంగిక స్వభావం, శరీరంలో విడుదలయ్యే రసాయిన ప్రక్రియలకే పరిమితమవుతుంటే, అందుకు భిన్నంగా మనలో లైంగిక శక్తి, మన ఆలోచనలకు అనుగుణంగా రూపుదిద్దుకొంటోంది. ఇప్పటికీ ఈ కీలక అంశాన్ని అత్యధికశాతం మంది గుర్తించడం లేదు. తమ లైంగిక ప్రవృత్తిని తమ అంగాలకే పరిమితం చేసుకొంటున్నారు. స్త్రీ, పురుషుల లైంగిక విలక్షణతలను సవ్యంగా అవగతం చేసుకోకలిగినప్పుడు, తమ లైంగిక శక్తిని ఉద్దీపింపజేసుకోగల అవగాహనను పెంపొందించుకోకలిగినప్పుడు కేవలం వంద సంవత్సరాల క్రితం మన పూర్వీకులు పొందిన లైంగికానందానికి అనేకరెట్లు అధికానందాన్ని పొందడం సులభ సాధ్యమవుతుంది. అయినా ఇప్పటికీ అత్యధికశాతం మంది తాము సహజంగా పొందకలిగిన లైంగికానందంలో అతిస్వల్ప భాగాన్ని మాత్రమే అందుకో కల్గుతున్నారు. తమ తమ స్థితి గతులన్నీ యధాతథంగానే వున్నా, భార్యాభర్తలు కేవలం తమ అవగా హనతో, కొద్దిపాటి ప్రయత్నంతో మామూలుగా పొందే లైంగికానందానికి వందరెట్లు

అధిక ఆనందాన్ని పొందగలరు.

ఆధునిక సమాజంలో ఎదురవుతున్న మానసిక ఒత్తిడి, ఆందోళన, ఉద్రిక్తతలు లైంగికశక్తిని హరించివేయడం గుర్తించిన తరువాతఅయినా, తమ లైంగికశక్తిని నిర్దేశిస్తోంది తమమనస్సేనని ప్రతి ఒక్కరూ అంగీకరించి తీరాలి. రెండు, మూడు వందల సంవత్సరాల క్రితం కూడా లైంగిక స్పందనలు శారీరికమైనవిగానే పరిమితమై వుండేవి. అప్పట్లో లైంగిక అనాచారాలు తలెత్తలేదు. కాని లైంగిక వ్యక్తీకరణ ఆలోచనలపై ఆధారపడినదిగా రూపుదాల్చడం మొదలైన తరువాత అనేక లైంగిక అనాచారాలు మానవ లైంగిక ప్రవృత్తిలో విడదీయరాని భాగాలుగా మారాయి. ఇద్దరు స్త్రీలు కలసి, ఇద్దరు పురుషులు కలసి లైంగికానందం పొందడం, హింసతో లైంగికోద్దీపనం పొందడం, మైథునానందం పొందడానికి చిన్నపిల్లల్ని ఎంచుకోవడం, స్త్రీల అవయవనిర్మాణాన్ని దొంగచాటుగా చూడడం, స్త్రీలకు సంబంధించిన ఏదో ఒక వస్తువును తాకి అమిత ఉత్తేజం, పారవశ్యం పొందడం వంటి లైంగిక అనాచారాలు ఇప్పుడు మానవ సమాజంలో స్థిరపడిపోయాయి. విశృంఖలమైనరీతిలో చెలరేగే లైంగిక ప్రేరణలు, ఆలోచనలు విపరీత లైంగిక ప్రవర్తనను కొనితెస్తున్నాయి.

తమ తమ ఆలోచనలను అమితంగా ప్రభావితంచేస్తూ, తమను చలింపజేసే అమిత బలమైన లైంగిక ప్రేరణలను, స్పందనలను సంపూర్ణంగా అవగాహనచేసుకొని, వాటిని తాము కోరిన రీతిలో మలచుకోగల అవకాశాన్ని కలిగించే, ఆధునిక, శాస్త్రీయ లైంగిక మనోవిజ్ఞానాన్ని అందించే సాధికారిక లైంగిక గ్రంథం చదవబోతున్నందుకు మిమ్మల్ని మున్ముందుగా అభినందిస్తున్నాను. లైంగిక స్వభావంపట్ల అంతు తెలియని అనేక చీకటికోణాలపై ఈ గ్రంథం వెలుగు ప్రసరిస్తుంది. సమగ్ర లైంగిక అవగాహనను కలిగిస్తుంది.

సి.నరసింహారావు

408, విజయటవర్స్,
శాంతినగర్, హైదరాబాద్-500028
98661-81388,040-66665146.

తెలుగుభాషా వికాస వీచిక

సజీవమైన భాష నూతన అవసరాలకు అనుగుణంగా నిరంతరం తనను తాను తీర్చిదిద్దు కోవలసి వుంటుంది. యాభై సంవత్సరాల పూర్వపు మన సమాజానికి, నేటి మన సమాజానికి అసలు పోలికేలేదు. సమాజపు రూపురేఖలు గుర్తుపట్టలేనంతగా మారి పోతున్నప్పుడు జీవనరీతిలో వస్తున్న మార్పులకు అనుసంధానంగా భాషావికాసం చోటుచేసుకోవాలి. పదికోట్ల మంది మాట్లాడే సజీవభాష తెలుగు. ప్రపంచ వ్యాప్తంగా అనేక నూతన శాస్త్రాలు, నూతన భాష్యాలు వెల్లివిరుస్తున్నప్పుడు, మెత్తం మానవ సమాజమే అపూర్వ రీతిలో పరివర్తనకు లోనవుతున్నప్పుడు తెలుగుభాష తన శబ్దసౌందర్యాన్ని, ధ్వని మాధుర్యాన్ని కోల్పోకుండా ఆధునికతను ప్రతిబింబించే జవసత్వా లను, నూతన అంశాలను ఎప్పటికప్పుడు ఇముడ్చుకోగల వెసులుబాటును, తప్పనిసరిగా కనబర చాలి. ప్రపంచంలో మరే భాషకు తీసిపోని రీతిలో ఎంతటి క్లిష్టమైన భావాన్నయినా వ్యక్తం చేయగల పరిణతిని సంతరించుకోవాలి. తెలుగు భాషా వికాసక్రమం నిరంతం కొనసాగాలి.

నేను 1977 లో తెలుగులో తొలి మనోవిజ్ఞాన మాసపత్రిక 'రేపు'ను ప్రారంభించి నప్పుడు పాఠ్యగ్రంథాలకే పరిమితమైవున్న మనోవిజ్ఞానాన్ని ప్రజలందరికీ అందుబాటులోకి తేవడానికి, అత్యంత క్లిష్టమైన, అతి సున్నితమైన మనోవిజ్ఞాన అంశాలను తొలిసారిగా మన మాతృభాషలో పరిచయం చేయడానికి సమకట్టాను. ఉదాహరణకు ఆంగ్లంలో విరివిగా విని యోగించే Personality Development కు దీటైన తెలుగు పదబంధం లేదు. తెలుగు అకాడమీ వారు దీనిని "మూర్తిమత్వ అభివృద్ధి" గా అనువదించారు. ఇది చాలా కృతకంగా, అర్థంకానిదిగా కన్పించింది. Personality Development ఆంగ్లంలో వ్యక్తంచేసే భావాన్ని అదే స్ఫూర్తితో తెలుగులో వ్యక్తం చేయగల "వ్యక్తిత్వ వికాసం" అనే నూతన పదబంధాన్ని రూపొందించాను. ఇది తరువాత అమిత ప్రాచుర్యం పొంది తెలుగు భాషలో అంతర్లీనమై పొయింది. ఈ పదాన్ని ఇప్పుడు ఎక్కువ మంది విరివిగా ఉపయోగించడం వలన దీనికి సాధికారిత చేకూరింది.

ఇక తెలుగు భాషలో పెద్దగా ఉపయోగించని అనేక ఆంగ్ల పదాలకు సైతం వాటి భావం స్పష్టంగా ఖచ్చితంగా సూర్ధించేలాగా నేను తెలుగులో నూతన పదాలకు రూపకల్పన చేసాను. Mental Hospital కు ఇంతకు పూర్వం 'మానసిక రోగచికిత్సాలయం' అనే అనువాదం స్థానే "మనోవైద్యశాల" అనే నూతన ప్రయోగాన్ని ప్రవేశ పెట్టాను. అలాగే Psychiatrist కు "మానసిక రోగ వైద్యనిపుణుడు" అనే పూర్వపు అనువాదానికి బదులుగా "మనోవైద్యుడు" అనే అనువాదించాను. ఇలా అనేక ఆంగ్లపదాలకు ఇంతకు పూర్వం వున్న అతిక్లిష్టమైన అనువాదాల స్థానంలో అతిసులభంగా, అసలు అనువాదమనే భావాన్నే కలుగనీయని రీతిలో నూతన పదబంధాలను రూపొందించడం జరిగింది.

ఇక లైంగిక విషయాలకు సంబంధించిన అంశాలను శాస్త్రీయమైనరీతిలో తెలుగులో వ్రాసేవారెవరైనా పెద్ద ఇబ్బందిని ఎదుర్కోవలసి వుంటుంది . అసలు లైంగిక విషయాలే తప్పని, ఛండాలమైన, పాపభూయిష్టమైనవని, సంస్కారవంతులెవ్వరూ వీటిని గురించి మాట్లాడ గూడదని భావించే ఛాందస, సాంప్రదాయిక సమాజంలో ఇంతకు పూర్వం లైంగిక విషయాలను వివరించడానికి ఉపయోగించిన పదాలనే ఇప్పుడు కూడా ఉపయోగించితే ఆయా పదాలు

పాఠకులలో లైంగిక విషయాలపట్ల నూతనదృక్పథాన్ని కలిగించడానికి ఏమాత్రం తోడ్పడవు.

యవ్వనం అంకురించే వేళ యువతీయువకులు తమంతట తాము లైంగికానందం పొందడాన్ని నేరంగా భావిస్తూ "హస్తప్రయోగం" అని దీనిని వివరించేవారు. "హస్త లాఘవం"అనే పదంలోలాగానే ఈ పదంలో కూడా నిరసన, వ్యంగం, హేళన, తప్పు అనేభావాలు ధ్వనిస్తున్నాయి. యువతీయువకులు స్వయంమైథునం జరుపుకోవడం, స్త్రీపురుషులు కలసి జరిపే మైథునానికి ఏ మాత్రం తీసిపోదని, ఇలా స్వీయలైంగికానందం పొందడం, మైథునానందం ఒకే స్థాయికి చెందినవని ఆధునిక పరిశోధనలు తెలియజేస్తున్నాయి. అందుకే "హస్త ప్రయోగం మంచిదని" వ్రాయడం పరిహాసాస్పదంగా, పరస్పరవిరుద్ధంగా వుంటుంది. అందుకే "హస్త ప్రయోగం" అనేపదం బదులుగా నేను "స్వయం మైథునం" అనే పదాన్ని మాత్రమే ఉపయోగించాను.

తెలుగులో కేవలం యాభైసంవత్సరాల క్రితమే లైంగికవిషయాలను గురించి వ్రాయడం ప్రారంభమైనది. అప్పట్లో ఒకరిద్దరు రచయితలు పెద్దఆలోచన లేకుండా కొన్ని లైంగిక సంబంధమైన పదాలను వాడుకలోకి తెచ్చారు. అవే పదాలను ఇప్పటికీ పట్టుకొని వేళ్ళాడనవసరం లేదు. నూతన అవగాహనతో, శాస్త్రీయదృక్పదంతో నూతన పదాలను రూపొందించుకోవలసిన ఆవశ్యకతను మనం విధిగా గుర్తించాలి. ఉదాహరణకు మైథునం పతాక స్థాయిలో పొందే అద్భుత ఆనందాన్ని తెలుగులో "భావప్రాప్తి"గా పేర్కొనేవారు. ఇది చాలా పేలవమైన, ఎటువంటి అర్థాన్ని సూచించని పదబంధం. ఆంగ్లంలోనే దీనిని "Orgasm" పేర్కొంటారు. ఇంత ముఖ్యమైన అంశాన్ని పేర్కొనడానికై రెండు పదాలతో కూర్చిన పదబంధాన్ని వినియోగించడం తెలుగు భాషకు శోభనివ్వదు. అందుకే "Orgasm" ను "అంగజం"గా నేను ఉపయోగించాను. "అంగజుడు" అంటే తెలుగులో 'మన్మథుడు' అనే అర్థం వుంది. పైగా 'అంగజం' అంటే శరీరాన్నుండి ఉద్భవించేది అనే అర్థం ఉంది.

అలాగే స్త్రీలలో పురుషాంగానికి దీటైనది జననాంగం కాదని "Clitoris" అని ఆధునిక లైంగికశాస్త్రజ్ఞులందరూ నొక్కి వక్కాణిస్తున్నారు. స్త్రీలలో ఇంతటి ప్రధానమైన ఈ అంగాన్ని గురించి భారతీయ భాషలలో ఎక్కడా పేర్కొనలేదు. ఇంతటి ప్రధానమైన స్త్రీ అంగాన్ని వాత్సాయనుడు అసలు గుర్తించనేలేదు. ఆంగ్లభాషా పరిచయంతో మొదట్లో తెలుగులో లైంగిక అంశాలను గురించి వ్రాసినవారు దీనిని 'యోనిశీర్షంగా' అనువదించారు. తరువాత చాలామంది ఈ పదాన్నే వాడుతున్నారు. ఇది కూడా రెండు పదాల కూడికతో ఏర్పడిన పదబంధం. పురుషాంగంతో పోల్చదగిన స్త్రీల ప్రధాన లైంగిక అంగాన్ని ఇలా యోనిశీర్షంగా పేర్కొనడం భావ్యంకాదు. పైగా ఈ పదబంధం ఇది స్త్రీల జననాంగానికి అనుబంధమైనదన్న ధ్వనితప్ప, మైథునంలో స్త్రీలల్లో అత్యంత కీలకపాత్ర వహించే అతి ప్రధాన అంగమన్న అర్థం స్ఫురింప జేయదు. తెలుగులో యోనిశీర్షం అనే పదాన్ని వాడే సమయానికి మాస్టర్స్, జాన్సన్‌లు *"Clitoris"* ప్రాధాన్యతని వెల్లడించే పరిశోధనా ఫలితాలను కూడా వెల్లడించలేదు. ముక్కుసరైన పేరు పెట్టలేక నోటిపైనుండేదిగా అభివర్ణించడం ఎంతటి అసంగతమైనదో అలాగే *"Clitoris"* ను 'యోనిశీర్షంగా' పేర్కొనడం అంతటి అసంబద్ధమైనది. "Clitoris" అనేది గ్రీకుభాష నుండి ఆంగ్లంలోకి జేరిన పదం. దీనికి గ్రీకు భాషలో "Central Point" అని అర్థం. గ్రీకుభాషలోని అర్థానికి ఖచ్చితంగా సరిపోయే లాగా "Clitoris" కు నేను 'కేంద్రిక' అనే నూతన పదాన్ని రూపొందించాను.

మగవారిలో పురుషాంగస్తంభనలో ఎదురయ్యేఇబ్బందుల్ని చెప్పడానికి "నపుంసకత్వం" అనే పదాన్ని విరివిగా వాడుతున్నారు. మగవారిలో అసలు నపుంసకులు ఎవ్వరూ వుండరని ఆధునిక లైంగిక శాస్త్రజ్ఞులు నొక్కివక్కాణిస్తున్నారు. పైగా నపుంసకత్వం అనే పదంలో ఇదొక శాశ్వతస్థితి అన్నట్లు, అసలు మగతనమే లేని వైకల్యస్థితిని సూచిస్తున్న ధ్వని వుంది. మగవారి లైంగిక సమస్య సూచించడానికి ఇటువంటి పదాన్ని ఉపయోగించడం ఆధునిక లైంగిక శాస్త్రం చెబుతున్న విషయాలను అవహేళన చేయడమేనని చెప్పక తప్పదు. అందుకే నేను "Impotency" ను వివరించడానికి 'అపటుత్వం' అనే పదాన్ని వినియోగించాను. ఈ అపటుత్వం అనే శబ్దంలో ఇది శరీరానికి, వ్యక్తిత్వానికి, మగతనానికి సంబంధించినది కాదని, కేవలం స్తంభనకు సంబంధించినదేనన్న, కేవలం తాత్కాలిమైనదన్న ధ్వని వుంది. అలాగే 'పుంసత్వం' మగతనానికి ప్రతీకగా వాడబడితే 'పటుత్వం' అనే పదం కేవలం లైంగికసంబంధమైన ధ్వనిని మాత్రమే స్ఫురింపజేస్తుంది.

స్త్రీల లైంగిక సమస్యలను గురించి పూర్వంగాని, ఇప్పుడుగాని భారతీయ భాషలలో ఎవరూ వివరించిన పాపాన పోలేదు. మైథునంలో పాల్గొనే స్త్రీలు పతాకస్థాయి ఆనందం పొందక పోవడాన్ని ఆంగ్లంలో "Frigidity" గా అభివర్ణిస్తున్నారు. దీనినే 'జడత్వం'గా నేను తెలుగులో పేర్కొన్నాను. అసలు స్త్రీలు ఇటువంటి స్థితికి లోనవుతారని తెలుగులో ఇంతవరకు ఎవ్వరూ వ్రాయలేదు. అందువలనే సహజంగానే ఈ పదం ఉపయోగించవలసిన అవసరం ఎవ్వరికీ రాలేదు. ఈ కారణం చేతనే 'జడత్వం'అనే పదం ఇతర అర్థాలతో వాడబడుతున్నదే తప్ప స్త్రీల లైంగిక పరిస్థితిని సూచించే పదంగా తెలుగులో ఎవ్వరు వాడలేదు.

నేను ప్రయోగించిన పదాలన్నీ తెలుగుభాషలో శాశ్వతంగా స్థిరపడాలని నేను ఆశించడంలేదు. వీటినెవ్వరైనా మెరుగుపరచితే అందరికంటే నేను ఎక్కువగా సంతోషిస్తాను. నా రచనలలో అనేకచోట్ల నేను వాడే పదబంధాలు, పదాలు, పాఠకులకు నూతన ప్రయోగాలుగా అనిపించినప్పుడు కూడా నేను ఉద్దేశించిన అర్థం వారికి తక్షణమే స్ఫురించేలా అమిత జాగ్రత్తగై కొంటాను. ఫలానా పదప్రయోగం ఏ ఆంగ్లపదానికి తర్జుమా అయివుంటుందని చదువరులు ఆలోచించవలసివస్తే ఆ పదం మాతృభాషలో సరిగ్గా ఇమడలేక పోతున్నదని నేను భావిస్తాను. నిరంతరం ఇంకా ఇంకా మెరుగైన పదప్రయోగాల వినియోగంపైనే తెలుగు భాషా వికాసక్రమం ఆధారపడి వుంటుందని నేను విశ్వసిస్తున్నాను.

నేను అనేక క్రొత్త పదబంధాలను ప్రయోగించడం, నూతన పదాలను రూపొందించ డంతో పాటు పెద్దగా వాడుకలోలేని పదాలను నూతన అర్థాలు స్ఫురించేలాగా, నూతనభావాలు విపులంగా వివరించడానికి అనువుగా వాడడం జరిగింది. నూతన జ్ఞానాన్ని సామాన్యప్రజలకు అందించదలచిన వారందరూ తప్పనిసరిగా అందరికీ అర్థమయ్యే రీతిలో, తెలుగు భాష సొగసు దెబ్బతినకుండా నూతన పదప్రయోగాలను రూపొందించుకు తీరాలి. అప్పుడు మాత్రమే మనోవిజ్ఞానమైనా, మరే విజ్ఞానమైనా తెలుగు భాషలో, తెలుగు వారి భావనలో గుర్తుతెలియని రీతిలో కలగలసిపోయి తెలుగుజాతి రక్తనాళాలలో, హృదయస్పందనలలో ఎన్నటికీ సజీవంగా మిగులుతాయి.

- సి. నరసింహారావు

జీవన మాధుర్యం

యవ్వనం అంకురించే సమయానికే లైంగికపరమైన రసాయనిక ప్రక్రియల ప్రభావంతో శరీరాన్ని పులకరింపజేసే లైంగిక స్పందనలు ఉధృతంగా చెలరేగుతుంటాయి. ఈ లైంగిక స్పందనల స్థాయి, వేగం పెరుగుతూ క్రమంగా, ప్రతి ఒక్కరికీ అద్భుతమైన లైంగికశక్తి చేకూరు తుంది. పసిపిల్లలకు అన్నం తినడం, అక్షరాలు దిద్దడం నేర్పినట్లు యువతరానికి లైంగిక అవగాహనను అందించే పరిణతి ప్రపంచంలో ఏ సమాజమూ ఇంతవరకు అందిపుచ్చుకోలేదు. అందుకే యువతీ యువకులు తమను ఉక్కిరిబిక్కిరి చేసే లైంగిక ప్రేరణల ధాటికి తట్టుకోవడమెలాగో, వాటిని ఎప్పుడు, ఎలా వ్యక్తం చేయాలో, ఎలా నియంత్రించాలో తెలియక తికమకపడుతుంటారు. అపరిమిత లైంగికశక్తిని సమకూర్చడం వరకే శరీర ధర్మం పరిమితమవుతుంది. ఇక ఈ లైంగికశక్తిని కోరిన రీతిలో శాసించే, ఆజ్ఞాపించే, అదుపుచేసే పూర్తి అధికారం మన మనసుకు సంక్రమిస్తుంది. ఈ కీలక అంశాన్ని గుర్తించుతూ, తమ లైంగిక స్వభావం పట్ల సమగ్ర అవగాహన పెంపొందించుకొనే యువతీ యువకుల మనస్సులలో లైంగిక అంశాలపట్ల గందరగోళం సమసిపోతుంది. తమ లైంగికశక్తిని పూర్తిగా వినియోగించుకోగల అవకాశం వారికి లభిస్తుంది.

తన వయస్సేవున్న ఓ యువకుని అంతరంగాన్ని ఓ యువతి దర్శించడం జరిగితే ఆమె ఆశ్చర్యంతో నిశ్చేష్టురాలువుతుంది. తన ఆలోచనాధోరణికి, అతని ఆలోచనలకు వున్న అంతరం గమనించి నివ్వెరపోతుంది. కేవలం లైంగిక భావన, ప్రేమ, ఆత్మీయత, సాన్నిహిత్యంలతో సంబంధంలేని కామ భావన, బూతుపుస్తకాలు చదవడానికి, అర్ధనగ్నంగానో, నగ్నంగానో వున్న స్త్రీల బొమ్మలు చూడడానికి అతనికి వున్న ఆసక్తి గమనించి ఆమె ఆశ్చర్యపోతుంది.

యవ్వన ప్రాంగణంలో ప్రేమభావన ఎలా జనిస్తుంది?

మగవారితో స్నేహం చేయడానికి, వారితో కలిసి మెలిసి తిరగడానికి చాలామంది యువతులు మందుగా ఎంతో ఉత్సాహాన్ని

కన్పరచుతారు. కానీ అతి కొద్దికాలంలోనే వీరు ఉత్సాహాన్ని కోల్పోయి యువ కులతో సన్నిహితంగా వుండడానికి వైముఖ్యాన్ని కన్పరచుతారు. మగవారు దురభిప్రాయాలు లేకుండా స్నేహం చేయరని, వారు తన పట్ల చూపిస్తున్న ఆసక్తి అంతా లైంగిక పరమైనదేనని, తాను పవిత్రమైన హృదయంతో సన్నిహితంగా వుండబోతే వారు అపార్థం చేసుకోబోతున్నారని ఓ యువతి ఆరోపిస్తుంది. ఈ ఆరోపణలో కొంతవాస్తవం లేకపోలేదు. యువతులకు లైంగిక వాంఛలను గురించి లైంగిక ఆనందాన్ని గురించి స్పష్టంగా తెలియకపోవచ్చు. కాని యువకులకీ విషయమై స్పష్టమైన అభిప్రాయం ఏర్పడుతుంది. యువతుల్లాగా వీరు కామాభిలాషను పవిత్రత, ప్రేమ అనే ముసుగునుండి చూడరు.

యువతులకు తెలియదు

యువతుల్లో కామభావనలను అణచుకొని వారు ప్రేమంటే ఒకరినొకరు కౌగలించు కోవడం, ఒకరితో ఒకరు గంటలతరబడి కబుర్లు చెప్పుకోవడమేననుకొంటారు. యవ్వనం చోటుచేసుకొన్న తరువాత తమకు ఉద్రేకం జనించిన సమయంలో అంగంలో మార్పులు చోటుచేసుకోవడం, స్వయం మైథునం ద్వారా అంగజం పొందడం యువకులకు సహజంగానే కనిపిస్తాయి. కామోద్రేకం కలగడం అంటే, స్త్రీలతో ప్రేమపూర్వకంగా వుండడమంటే అంగజం పొందకల్గడమేనని యువకులు గ్రహించగలరు. కాని యువతులకు అంగజాన్ని గురించిన అవగాహన ఏర్పడకపోవచ్చు.

మగవారిలో ఆలోచనలన్నీ అవే

స్త్రీల శారీరిక నిర్మాణమే మగవారికి విభిన్నంగా వుంటుంది. మైథునంలో పాల్గొన్నా వారు అంగజం పొందకపోవచ్చు. అసలు జీవితకాలంలో ఎన్నడూ అంగజం పొందకుండా తల్లులైనవారు ఎంతో మంది వున్నారని డా॥ ఛెస్సర్ పేర్కొంటున్నాడు. అందుకే వారిఅంత రంగంలో తాము గృహిణిగా, తల్లిగా వుండడాన్ని గురించే వారు ఎక్కువగా ఆలోచిస్తుంటారు. వారు ప్రేమను గురించి, వివాహాన్ని గురించి ఆలోచిస్తుంటే ఈ ఆలోచనలే వారిలో చోటు చేసుకొంటాయి. అందుకే మైథునం అత్యంత ప్రధానమైన విషయంగా వారు పరిగణించరు. ఇందుకు భిన్నంగా యువకులు లైంగికానుభవం గురించే ఎక్కువగా ఆలోచిస్తుంటారు. యువతులతో సన్నిహితంగా వుంటున్నప్పుడు వారిలో తప్పనిసరిగా కామభావనలు చెలరేగుతాయి.

యువతీయువకుల అంతరం

తన వయస్సేవున్న ఓ యువకుని అంతరంగాన్ని ఓ యువతి దర్శించడం జరిగితే ఆమె ఆశ్చర్యంతో నిశ్చేష్టురాలువుతుంది. తన ఆలోచనాధోరణికి, అతని ఆలోచనలకు వున్న అంతరం గమనించి నివ్వెరపోతుంది. కేవలం లైంగిక భావన, ప్రేమ, ఆత్మీయత, సాన్నిహిత్యంలతో సంబంధంలేని కామభావన, బూతుపుస్తకాలు చదవడానికి, అర్థనగ్నంగానో, నగ్నంగానో వున్న స్త్రీల బొమ్మలు చూడడానికి అతనికి వున్న ఆసక్తి గమనించి ఆమె ఆశ్చర్యపోతుంది. నగ్నంగా వున్న స్త్రీలను చూడడానికి మగవారు కన్పరచే ఆసక్తి మగవారిని నగ్నంగా చూడడంపట్లగాని, అటువంటి బొమ్మలు చూడడంపట్లగాని స్త్రీలకు వుండదు.

స్త్రీలు బూతుపుస్తకాలు చదువుతూ మగవారు పొందే ఆనందంలో వెయ్యోవంతుకూడా పొందలేరు. అసలు రహస్యమేమిటంటే మగవారికి ఉద్రేకం ఒక రీతిలో జనిస్తుంది. ఓ సినిమా చూసి, ఓ పుస్తకం చదివి తాము ఉద్రేకానికి లోనయినట్లే స్త్రీలుసైతం ఉద్రేకం పొందుతారని అనుకోవడం పొరపాటు.

ఆమె తిరస్కరించింది

మాలతి ఓ ప్రభుత్వకార్యాయంలో పనిచేస్తోంది. హైదరాబాదులో ఆమె తమ బంధువుల ఇంటివద్ద వుంటోంది. ఆమెకు వస్తున్న జీతాన్నంతటినీ తన దుస్తులకోసం,తన అలంకరణకోసమే ఖర్చుపెట్టేది. ఆమెతో స్నేహం చేయాలని ఎంతోమంది ఉత్సాహం కన్పరచే వారు. కాని ఈమెకు చొరవ తీసుకోగల స్థైర్యం లేకపోవడంతో ఎవరితోనూ ఫ్రీగా సంభాషించేదికాదు. చివరకు తమ ఇంటి ప్రక్కన వుంటున్న రాజారావుతో ఆమెకు పరిచయమైంది. అతనితో ఎన్నో సాయంత్రాలు కలిసి తిరిగేది. అతనామెను ఒకటిరెండు సార్లు చుంబించాడు. ఆమె తిరస్కారభావంతోనే అందుకు అంగీకరించింది. అతనో సారి తనకాంక్షను వ్యక్తం చేశాడు. ఆమె నిర్ద్వందంగా తిరస్కరించింది.

అంతా బూటకం

కాని అతను తనని ప్రేమిస్తున్నట్లుగా ఊహించుకోవడం మొదలు పెట్టింది. ఒక రోజు అతను ఆలస్యంగా వచ్చి అందుకు క్షమాపణలు తెలుపుకొంటుంటే ఇది అతని ప్రేమ భావనకు చిహ్నమని ఆమె భావించింది. అతను సైతం ఆమెతో ఎక్కువ కాలం గడపడానికి ఆసక్తి కన్పరచేవాడు. తరువాత ఒకరోజున రాజారావు మరొక స్త్రీతో కలిసివుండడాన్ని ఆమె గమనించి నిశ్చేష్టురాలైంది. తనను అతడు మోసం చేశాడని భావించుకొని విపరీతంగా దుఃఖించింది. తనతో ఇన్ని సాయింత్రాలు గడిపింది. తనతో ఎన్నెన్నో సినిమాలకు, పార్కులకు తిరిగింది కేవలం బూటకమేనని తనను వంచించాడని ఆమె అనుకోసాగింది.

ముందు ప్రేమకాదు

మాలతికి మగవారి ప్రవృత్తి పట్ల అవగాహనలేదు. తమతో సన్నిహితంగా వుంటే తమపట్ల ఆసక్తికన్పరచితే అదంతా ప్రేమనని యువతులు భావిస్తారు. ఆమెతో తనకున్న పరిచయాన్ని అతను అంతటి సీరియస్‌గా తీసుకోలేదు. స్త్రీలతో సన్నిహితంగా కూర్చుని సంభాషించడం, వారి శరీరాన్ని స్పర్శించడం, వారు అనుమతించితే ఇంకా ముందుకు వెళ్ళడం, మగవారి ఆలోచనలు ఇంత వరకూ మాత్రమే పయనిస్తాయి. మగవారితో ముందు ప్రేమభావన కలిగి తరువాత కామభావన కలగడం జరగదు. స్త్రీలల్లో మాత్రమే ఇలా జరుగుతుంది.

ప్రేమించగల స్థాయి

అందుకే మాలతి తాను మోసపోయాననుకొన్నది. అతనిపట్ల తనలో ప్రేమభావన జనించినట్లు తనపైకూడా అతనిలో ప్రేమభావన ఉదయించి వుంటుందని ఆమె అనుకొన్నది. కాని అతను మానసికంగా ప్రేమించగల స్థాయికి ఎదగలేదు. అతనిలో కేవలం ఉద్రేకం, ఆ ఉద్రేకానికి అనుబంధమైన భావనలే లైంగిక ఉవ్వెత్తున ఎగిసిపడుతుంటాయి. అతను

మామూలుగా పరిగణించిన ఈ పరిచయాన్ని ఈమె తీవ్రంగా తీసుకొంది. ఆలోచనారీతిలో యువకులకు, యువతులకు మధ్య వున్న తేడాను గ్రహించినట్లయితే ఆమె ఇలా నిరాశకు లోనయ్యేదికాదు.

ఇది ప్రేమకాదు

యువకులు ప్రేమభావనలో చిక్కుకోవడం జరుగుతుందా? చాలామంది యువకులు తాము తీవ్రమైన ప్రేమభావనలో చిక్కువడిపోయినట్లు చెబుతుంటారు. వారు మామూలుగా తమలో చెలరేగే లైంగికభావాలను ప్రేమగా భావించుకోవడం జరుగుతుంటుంది. అందువలన వారు లేనిపోని ఆందోళనకు, ఉద్రిక్తతకు లోనవుతంటారు. శ్రీపతి ఇంజనీరింగు చదవడం పూర్తి చేసిన తరువాత స్వంతంగా ఓ మెకానిక్ షాపు నిర్వహిస్తున్నాడు. అతను ముందుగా ఓ యువతితో పరిచయం పెంచుకొన్నాడు. కొంతకాలానికి ఆమెపట్ల అతనికి విముఖత జనించింది. ఆ తరువాత మరో యువతితో దాదాపు ఓ నాలుగు నెలలు సన్నిహితంగా వున్నాడు. ఆమెతో సైతం అతను ఎక్కువకాలం గడపలేకపోయాడు. తన జీవితంలో అర్థాంగిగా ప్రవేశించగల అర్హత, స్థాయి వారికి లేదనుకొన్నాడు. చివరికతనికి రాధతోపరిచయమైంది. తానింతకాలమూ రాధవంటి యువతి కోసరమే ఎదురు చుస్తున్నానని అతననుకొన్నాడు. ఆమెసైతం ఇతని పట్ల పూర్తి ఇష్టతను కన్పరచింది. ఒకర్నొకరు గాఢంగా ప్రేమించు కొంటున్నట్లు వారు భావించుకోసాగారు.

తెలుపని అభ్యంతరం

వాళ్ళు అభిరుచులు, అభిప్రాయాలు, అభిలాషలు అనేక సందర్భాలలో ఒకటిగా వున్నాయి. ఒకరిని విడిచి ఒకరు ఒక్క రోజు కూడా వుండలేక పోయేవారు. ఇద్దరూ పరిణ యమాడాలని నిర్ణయించుకొన్నారు కూడా! తమ తల్లిదండ్రులకు ఈ విషయాన్ని వారు తెలియజేశారు. తల్లితండ్రులు కూడా ఎంతో సంతోషంతో ఆమోదించారు. వారు తమ భవిష్యత్తు ప్రణాళికలు కూడా రూపొందించుకొన్నారు. ఇక రాధ మనస్సులో ఎటువంటి శంకలూలేవు. అతన్ని తన భర్తగానే భావించుకొంది. అతనేమి చేస్తున్నా ఆమె అభ్యంతరం తెలుపలేదు. వివాహమయ్యే వరకూ లైంగిక సంబంధం లేకుండా వుంటేనే మంచిదేమోనని ఆమె అనుకొన్నదిగాని ఆ ఆలోచనను ఎప్పుడూ వ్యక్తం చేయలేదు.

ఆసక్తి క్షీణించింది

కాని అతికొద్ది కాలానికే అతనిలో ఏదో మార్పు వస్తున్నట్లు ఆమె గమనించసాగింది. శ్రీపతి ఇదివరలోలా ఎక్కువ కాలం రాధ సాన్నిధ్యంలో గడపడానికి ఉత్సాహం కన్పరచడం లేదు. ఓ సాయంత్రం ఆమెను కలుసుకోవడానికి వస్తాననేవాడు. కాని రెండు రోజుల వరకూ ఆమెకు కన్పించేవాడుకాదు. తనిలా కలవక పోయినందుకు ఏవో పేలవమైన కార ణాలు చెప్పేవాడు. అంతేకాదు. అతిస్వల్పమైన కారణాన్ని పురస్కరించుకొని ఆమెతో కలహించే వాడు. ఆమె ఏమీ మట్లాడకపోయినా ఆమెపై కోపగించుకొనేవాడు. ఆమెతో రాజీపడడానికి అతనే మాత్రమూ ప్రయత్నించేవాడు కాదు. రాధ శ్రీపతిని కలసి పలకరించబోతే విసుక్కునే వాడు. తమ మధ్యనెలకొన్న అనుబంధం తెగిపోతుందని ఆమె అనుమానించసాగింది.

ఆమెను ఈ పరిణామం ఎంతో కలవరపరిచింది. ఆమెకు తన లోపమేమిటో, అతనెందుకిలా మారిపోయాడో ఎంతగా తలబ్రద్దలు కొట్టుకొన్నా అర్థం కాలేదు. తమ వివాహాన్ని అతను మళ్ళీ వాయిదా వేయబోవడంతో ఆమె ప్రశ్నించింది. తనపై అతనికి అదివరలో వున్న ప్రేమ ఇప్పుడు లేదని, తనను వివాహంచేసుకోకుండా వుండడానికే అతనిలా వాయిదాలు వేస్తున్నాడని ఆమె ఆరోపించింది. అతనికేం చెప్పాలో కొంతసేపు పాలుపోలేదు. ఆమె ప్రశ్నించిన తీరు అతన్ని కలవరపరచినమాట వాస్తవం. చివరికతను గొంతు పెగల్చుకొని ఆమెపట్ల తన దృక్పథంలో మార్పేమీ లేదని, ఈ మధ్య తనకు మనస్సు బాగుండక అలా ప్రవర్తించుతున్నానని సమాధానం చెప్పాడు.

యువతులంతా ఒకటే

కాని అతనికి తనమదిలోని అభిప్రాయాన్ని యధాతథంగా వ్యక్తం చేసే ధైర్యంలేక అలా చెప్పాడు. రాధపట్ల అతని ఆసక్తి క్షీణించింది. అతన్ని ఈ సారి తీవ్రమైన నిరాశ అవహించింది. తనేయువతితోను సన్నిహితంగా వుండలేనని, తాను ఎంతగానో ప్రేమించానని అనుకొనే యువతులపట్ల తన మదిలో నిజంగా ప్రేమచోటుచేసుకోవడం లేదని అనుకో సాగాడు. శ్రీపతి తనకు పరిచయమైన యువతుల పట్ల ఎంతో ఆసక్తి కన్పరచేవాడు. వారిని వదలి ఒక్కక్షణం వుండలేకపోయేవాడు. వారు ఇతన్ని ఎంతో సన్నిహితంగా భావించు కొనేవారు. అతను హద్దుమీరినా తరువాత తరువాత వారించలేకపోయేవారు. అతను వారితో లైంగికానుభవం పొందేవాడు. అతికొద్దికాలంలోనే వారిపై అతనికి ఆసక్తి క్షీణించేది. ఈ సందర్భంలో అతనికి యువతులంతా ఒకేవిధంగా కన్పించేవారు. వారిలో వైవిధ్యం వుంటుందన్న విషయమే అతనికి తెలిసేదికాదు. అందరూ ఒకేలా కన్పించడంతో, తాను సన్నిహితంగా వుంటున్న యువతిపై సహజంగానే అతని ఆసక్తి క్షీణించేది. తాను ఇంత కాలమూ సాగిస్తున్న అన్వేషణ అంతా విఫలమయినట్లు అతనికి కన్పించేది. ఆయా యువతుల వద్ద మరేమీ ప్రత్యేకత లేనట్లు అతను భావించేవాడు. ఇంతగా శ్రమించి వారిహృదయాలను గెలుచుకోవడం అంతా వృధా అనిపించేది.

ప్రత్యేకత లేదు

ఈ పరిణామాన్ని గుర్తించగానే శ్రీపతి తీవ్రమైన నిస్పృహకు లోనయ్యేవాడు. తాను కోరుతున్న లక్షణాలు వున్న యువతి తన కెన్నటికీ లభ్యంకాదేమోనని వాపోయేవాడు. తాను వివాహమాడబోయే యువతికి మరెవ్వరికీ లేని ప్రత్యేకత ఏదో వుండాలని అతను అభిలషించేవాడు. ఆ ప్రత్యేకత ఏమిటో అతనూ స్పష్టంగా చెప్పలేకపోయేవాడు. కానితనకు పరిచయమైన యువతులెవ్వరిలోనూ తాను అభిమానించదగ్గ ప్రత్యేకత ఏదీలేదనిపేర్కొనేవాడు.

ప్రేమ అంటే ఏమిటి?

శ్రీపతి ఆలోచనా ధోరణి గందర గోళంగా వున్నట్లు మనకు అనిపించవచ్చు. కాని చాలమంది యువకుల ఆలోచనాధోరణి ఈ కోవలోనే వుంటుంది. శ్రీపతి దృష్టి అంతా లైంగిక పరంగానే వుంది. యువకులందరి దృష్టి దాదాపు ఇదే రీతిలో వుండవచ్చు. కాని అతనా విషయాన్ని అంగీకరించడానికి నిరాకరించుతున్నాడు. ఇంకా తనకేదో కావాలని

అతను ఎదురుచూస్తున్నాడు.యువతులలో ఎన్నెన్నో తేడాలుంటాయి. అంతుతెలియని వైవిధ్యం వుంటుంది. కాని వారిని లైంగిక పరంగా మాత్రమే చూస్తే ఓ యువకుడికి వారంతా ఒకేలా కన్పించవచ్చు. యువతులతో మైధునానందాన్ని పొందడం దాదాపు ఒకే రీతిలో వుండవచ్చు. కాని స్త్రీ పురుషుల సంబంధమంటే, ప్రేమ అంటే కేవలం మైధునానందాన్ని పొందడమేకాదు. వారిలో ప్రేమను ప్రోదిచేసి, వృద్ధిచేసేవి అనేకానేక విషయాలుంటాయి. అవన్నీ లైంగికపరమైనవికావు. ఒకరిపట్ల ఒకరికి అన్యోన్యత, విశ్వాసం, అనురాగం ఏర్పడ వచ్చు. వీటిని గుర్తించకుండా కేవలం కామసంబంధం ఏర్పడడంతో తమ మధ్య అన్యోన్యత, ప్రేమ నెలకొనాలని ఎదురుచూడడం పొరపాటు. శ్రీపతి ఖచ్చితంగా ఇదే కోవలో ఆలోచించే వాడు. యువతుల సాహచర్యంతో తాను పొందగోరుతున్న సంతోషం, సంతృప్తి మైధునానందం ద్వారా లభించకపోవడంతో అతను తీవ్రమైన నిస్పృహకు లోనవ్వడం జరిగింది.

ఏకైక గమ్యం

శ్రీపతికి తన దృక్పథం రాధ దృక్పథం ఒకేలా వున్నాయని, తానుకోరుతున్న యువతి ఇప్పటికి లభ్యమైందని మొదట్లో అనిపించిన మాట వాస్తవం. కాని అతని దృష్టి ఆమె దృక్పథంపైనా, ఆమె వ్యక్తిత్వంపైనా లేదు. వాటికతను అంతటి ప్రాధాన్యతను సైతం ఇవ్వలేదు. ఆమెతో లైంగికానందం పొందడమే అతనికి ఏకైక గమ్యం. ఈ విషయాన్ని అతనూ స్పష్టంగా గ్రహించి వుండకపోవచ్చు. ఆమెపట్ల ఇతనిలో వున్న ఆసక్తి, ఆకర్షణలు ఇంతకు ముందు ఇతనికి పరిచయమైన యువతుల పట్ల జనించిన వాటికి విభిన్నమైనవి కావు. అతను యువతులను కేవలం లైంగిక పరంగా చూడడానికి మాత్రమే అలవాటు పడడంతో ఎవరిలోనూ ఏ ప్రత్యేకత అతనికి కన్పించేదికాదు.

మోసగించాలని కాదు

రాధ శ్రీపతిని అర్థం చేసుకొన్నంతటి తీక్షణంగా అతను ఆమెను అర్థం చేసుకోవడానికి ఏనాడు ప్రయత్నించలేదు. ఆమె ఓ ప్రధానమైన విషయాన్ని గుర్తించలేక పోయింది. శ్రీపతికింకా మానసిక పరిపక్వత చేకూరలేదని, అతను పదిహేను సంవత్సరాల ప్రాయంగల యువకునిలా ఆలోచిస్తున్నాడని ఆమె గ్రహించలేకపోయింది. యవ్వనం అంకు రించే తొలిదినాల్లో కామభావనలతో సతమతమైపోతూ మరెటువంటి ఆలోచనలకూ ఆస్కార మివ్వని యువకునిలా అతను ఆలోచిస్తున్నాడని ఆమె గుర్తించలేకపోయింది. అంతేకాదు. జీవితం ఎంతటి క్లిష్టమైనదో, వివిధ వ్యక్తుల ప్రవృత్తి, ప్రవర్తనలకు వారి అంతరంగంలో కదలాడే భావ సముదాయానికి మధ్య ఎంతటి అంతరం వుంటుందో ఆమె గుర్తించి వుంటే శ్రీపతితో ఇలా ప్రవర్తించేదికాదు. అతను చెబుతున్న విషయాలను యాథాతథంగా విశ్వసించేది కాదు. అతనికి సైతం ఆమెను మోసం చేయాలన్న ఉద్దేశ్యం లేకపోవచ్చు. కాని తెలియని తనంతో కూడిన వారి ప్రవర్తన ఇద్దరికీ ఎంతో చెరుపు చేసింది.

హృదయాల్ని జయించాలి

చాలమంది మగవారికి తమ సామర్థ్యంపై తమకు విశ్వాసముండదు. అందుకే దాన్ని నిరూపించుకోవడానికై వారు ప్రతిక్షణమూ ప్రయత్నిస్తుంటారు. యువతుల అభిమానం

చూరగొనాలని, వారి హృదయాలను జయించాలని యువకులు ఆరాటపడుతుంటారు. యువతులను ఆకర్షించగల సామర్థ్యాన్ని వ్యక్తం చేసుకోవడానికై వారు ప్రయత్నిస్తుంటారు. ఆమె నెలాగోలా లొంగదీసుకోవడం, ఆమెను తన వశం చేసుకోవడం అతనికెంతో సరదాగా, సంతోషంగా కనిపిస్తుంది.మానసిక పరిణితి చోటు చేసుకోనంతవరకూ యువకుల్ని ఈ రకమైన ఆలోచనలే వెన్నాడుతుంటాయి. అందుకే ప్రేమానుబంధంలో చిక్కుపడిన యువతులు తాము ప్రేమించే యువకులకు పూర్తిగా వశమయ్యామన్న భావన కలుగనీయగూడదని మనస్తత్వవేత్తలు చెబుతున్నారు. స్త్రీల హృదయాలను జయించి తన సామర్థ్యాన్ని ఋజువు చేసుకోవాలని ఆరాటపడే యువకునికి తానభిమానిస్తున్న యువతి పూర్తిగా తన వశమై పోయిందని అనుకోగానే ఆమెపట్ల అతని ఆసక్తి క్షీణిస్తుంది. పైన పేర్కొన్న శ్రీపతిలాగా అతని దృష్టి కేవలం లైంగిక పరమైనదే అయివుంటే ఒకసారి మైధునానందం పొందగానే ఆమెపట్ల విముఖత జనించుతుంది.

మహత్తర ప్రయోజనం

స్త్రీలు తమలోని లైంగికభావనలకు అధికతరమైన విలువనిస్తారు. వారి దృష్టి అంగజం పొందకల్గడంవరకే పరిమితమైవుండదు. లైంగికానందాన్ని వారు మాతృత్వం పొందడానికి సాధనంగా పరిగణిస్తారు. ఈ లైంగికానందం మరో మహత్తర ప్రయోజనం కోసరమని వారు భావించుతారు. మాతృత్వం పొందడం ద్వారా తమ జీవితానికి పరిపూర్ణత చేకూరుతుందని వారు విశ్వసిస్తారు. కాని మగవారికలా కాదు. వీరిలో ఉదృతంగా చెలరేగే లైంగికభావనలు మైధునంవద్ద నిలచిపోతాయి. తమలో కామభావనలు వెల్లివిరిసిన ప్రతి సందర్భంలోను తండ్రిని కావచ్చన్న ఊహ మగవారికి కలుగదు. అందుకే వారు కేవలం లైంగిక భావనలనే అంతటి ప్రధానమైనవిగా పరిగణించడం జరుగుతుంది. కేవలం కామభావ నలే చెలరేగుతున్నప్పుడు వారు ఎప్పటికప్పుడు ఓ క్రొత్తదనంకోసం, ఓ నూతన అనుభూతి కోసరం ఎదురుచూస్తుంటారు. లైంగిక కృత్యాన్ని కేవలం ఓ దైనందిన, యాంత్రిక చర్యగా భావించే యువతులపట్ల అతి త్వరలోనే మగవారు ఆసక్తి కోల్పోవడం జరుగుతుంది.

అపార్థాలు

క్రొత్తగా యవ్వనం సంతరించుకొన్న యువతీ యువకులు కొందరు తాము అత్యంత గాఢంగా ప్రేమించుకొంటున్నట్లు పేర్కొంటుంటారు. వారు చెబుతున్న విషయాలను అంతటి సీరియస్‌గా తీసుకోనవసరంలేదు. వారిమధ్య నెలకొన్న అనుబంధం చాలా సంకుచితమైనది. ఒకరిపట్ల ఒకరికి వుండే లైంగిక ఆకర్షణనే వారు ప్రేమ అనుకోవడం జరుగుతుంది. కాని వారు ఈ విషయాన్ని గుర్తించరు. అందుకే వారు అనేకసార్లు ఒకర్నొకరు అపార్థం చేసు కోవడం, చీటికి మాటికీ వారిమధ్య విభేదాలు తలెత్తడం జరుగుతుంది. ఇలా జరగడానికి కారణం పరస్పర అవగాహనకోసం వారేనాడూ తీవ్రంగా ప్రయత్నంచక పోవడమే. వారు ప్రేమించుకోవడం కాదు. తమలో చెలరేగుతున్న కామభావనలకు అనుగుణంగా స్పందిస్తు న్నారు. అంతే. వారిమధ్య ప్రేమ చాలా ప్రాథమిక స్థాయిలో చోటుచేసుకొన్నదని, వారేమాత్రం ప్రయత్నించినా అది క్రమంగా విస్తృతం కావచ్చని గుర్తించాలి.

ఇదంతా సహజమే

యువకులెవరూ స్నేహాన్ని సన్నిహితంగా చూడరని, వారు అతికొద్దికాలంలోనే మితిమీరి ప్రవర్తించబోతారని యువతులు ఆరోపిస్తుంటారు. కాని ఇందులో విపరీతమైనదేమీ లేదని యువతులు గుర్తించాలి. యువకులు లైంగికానందాన్ని చవిచూడాలన్న సహజ కాంక్షతో అలా ప్రవర్తించవచ్చు. యువతులకు సన్నిహితంగా మెలగడంతో, ఒకరిపట్ల ఒకరు ఆసక్తి కన్పరచుకోవడంలో సంతృప్తి లభించవచ్చు. కాని యువకులకు అలాకాదు. మైథునంలో పాల్గొంటేతప్ప వారిలో చెలరేగే కామభావనలు చల్లబడవు.

కామపరమైనవి

కొంతమంది యువకులు యువతులతో కలసి గంటలతరబడి కబుర్లు చెబుతుంటారు. ఏ మాత్రం అవకాశం లభించినా వారి చేతులను తాకుతారు. తరువాత చుంబించవచ్చు. ఇవన్నీ చూసి యువతులు కంగారుపడరు. తాముహద్దు మీరడం లేదని, ఈ చేష్టలన్నీ ప్రేమపూర్వకమేనవేతప్ప కామపరమైనవి కావని యువతులు భావించుతారు. వారు గంటల తరబడి ఎన్నో విషయాలు సంభాషించినా లైంగిక సంబంధమైన ప్రసక్తి ఏమీ లేకపోవచ్చు. ఒకరిచేతులు ఒకరు పట్టుకోవచ్చు. ఒకరికళ్ళల్లోకి ఒకరు చూస్తూ కూర్చోవచ్చు.కాని ఇవన్నీ కేవలం కామపరమైన చేష్టలే. వాటి అడుగున లైంగికభావన ఖచ్చితంగా ఉండితీరుతుంది.

విపరీతం కాదు

యువతీయువకులు ఇలా సన్నిహితంగా మెలగడంలో విపరీతమేమీలేదు. పైగా అది చాలసహజంకూడా ఈ వయస్సులో ఒకరిపట్ల ఒకరికి ఆసక్తి జనించడం, ఆకర్షణ రగుల్కొనడం సామాన్యమే. కాని యువతీ యవకులు ఈ విషయాన్ని గమనించాలి. తమ ప్రవర్తనకు కారణం ఈ వయస్సులో జనించే ఆకర్షణేనని దానిని ప్రేమగా పరిగణించడం తప్పనివారు గుర్తించాలి.

అనుభవం కోసరం

యువకులతో కొద్ది పాటి చనువుగా వుంటే వారు మరింతటిచనువు తీసుకోబోతారు. స్త్రీలలా సన్నిహితంగా గడపడంతో వారు సంతృప్తి పొందలేరు. వారు చేతులు స్పర్శించినా, చుంబించినా వారి దృష్టి ఎప్పుడూ మైదునంపైనే వుంటుంది. ఆ అనుభవాన్ని చవిచూడాలన్న కాంక్ష వారిలో అతితీవ్రతరంగా విజృంభిస్తుంటుంది. ఈ సందర్భంలోనే ఓ విచిత్ర సన్నివేశం సంభవిస్తుంది. మగవారిలో మైదునకాంక్ష ఎంతో ఉధృతంగా జనిస్తుంది. కాని యువతులలో ఇలాకాదు. తమలో వ్యక్తమైనంతటి తీవ్రంగా యువతులలో కామభావన వ్యక్తం కాకపోవడంతో ఇక ఆమెను సమ్మతింపజేయడానికి తానామెను ప్రేమించుతున్నట్లు పేర్కొనడం జరుగుతుంది. తానిలా పేర్కొనకపోతే ఆమె అంగీకరించకపోవచ్చని అతను భావిస్తాడు. ఒకసారి తాను ప్రేమిస్తున్నట్లు పేర్కొంటే ఇక అతను తనలో చెలరేగే కామభావనలన్నిటినీ ప్రేమభావనలుగా పొరబడడం జరుగుతుంది.

అబద్ధమాడవచ్చు

కొన్ని కొన్ని సందర్భాలలో తమకు పరిచితమైన యువతిని మోసగించాలన్న

దృష్టితోనే యువకులు అబద్ధం చెప్పవచ్చు. యువతులు ఏమాత్రం జాగరూకతతోవున్నా ఇటువంటి సన్నివేశం తల ఎత్తకుండా జాగ్రత్తపడకల్గుతారు. ఎవరో క్రొత్తగా పరిచయమైనవ్యక్తి మొదటి చూపులోనే గాఢమైన ప్రేమలో తగుల్కొన్నానని చెబితే యువతి ఆ విషయాన్నితీవ్రంగా పరిగణించనవసరం లేదు. ఇలా మోసగించే ఉద్దేశ్యంతో సంభాషించుతున్న యువకుడిని యువతి అర్థం చేసుకోకల్గుతుంది. అతనికి దూరంగా వుండడానికి ప్రయత్నిస్తుంది.

పరిణామాలు గుర్తించరు

కాని యువకుడు తనను తాను మోసగించుకొంటున్నప్పుడు, తనలో చెలరేగే భావనలను తప్పుగా అర్థం చేసుకొంటున్నప్పుడే నిజంగానే ఓ క్లిష్టమైన సన్నివేశం తలఎత్తు తుంది. అతనిలో జనించిన తీవ్రమైన ఆకర్షణను అతను ప్రేమ అని పొరబడు తుండవచ్చు. అందుకే యువతులు మగవారి మనస్సును అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలి. ఆమె తన కన్యత్వానికి ఎంతో విలువఇస్తుంది. కన్యత్వం కోల్పోతే సర్వం కోల్పోయినట్లే ననుకొం టుంది. కాని యువకుడు ఈ విషయాన్ని ఏమీపట్టించుకోడు. తాను ఆ సుందరానుభూతిని పొందాలన్న తపనే తప్ప ఆ తరువాత పరిణామాలను అతను గుర్తించడు. యువతుల్లా యువకులకు ఈ విషయంలో ముందు చూపు వుండదు. విచారించదగిన పరిణామాలేమీ ఎదురుకావని అతను గాఢంగా విశ్వసిస్తుంటాడు. కాని ఆమె గర్భవతి అవడం సంభవించితే అప్పటికి అతనికి మైకం తొలగుతుంది.అతను విపరీతమైన క్రోధానికి భయానికి లోనవుతాడు.

కొంపమునిగేదేమీ లేదు

వివాహం అయ్యేవరకూ వేచివుండమని యువతి స్పష్టంగా చెప్పవచ్చు. అందుకు అతను సైతం అంగీకరించవచ్చు. కాని ఆ యువతి సైతం ఇతన్ని గాఢంగా ప్రేమిస్తున్నట్లు భావించితే ఆ విషయం తెలియజేసి వూరుకోవచ్చు. ఇద్దరూ పరస్పరం అవగాహన పెంపొం దించుకొని ఈ అనుభవం పొందడానికి కొంతకాలం వేచివుంటే కొంపమునిగేదేమీ లేదు. ప్రేమించడంలో పొరపాటులేదు. కాని ఆ ప్రేమకోసరం జీవితాన్నే ఫణంగా పెట్టడం తప్పు. నిజమైన ప్రేమ భవిష్యత్తులో నెలకొంటుంది. ఇప్పుడు అందుకు తగిన పునాదులు వేయడమే ఎవరైనా చేయదగినపని. ఇప్పుడే గాఢమైన ప్రేమానుభూతి చవిచూడాలనుకోవడం నడక రాకముందే పరుగెత్తాలనుకోవడం వంటిది. ఈ విషయాన్ని తమ మదిలో ఎప్పుడూ జ్ఞాపకం వుంచుకొంటే తరువాత పశ్చాత్తాప పడవలసిన పరిస్థితి సంభవించదు.

యవ్వన ప్రాంగణంలోకి అడుగిడిన యువతీ యువకులు అస్పష్టమైన ప్రేమానుభావనలో అనేకసార్లు తగుల్కొనడం జరుగుతుంది. కాని ఇది ప్రేమ కాదు. ప్రేమ అని వారు పొరపాటుపడుతుంటారు. యువతీ యువకులు లైంగిక ఉద్రేకాలకు, ప్రేరణలకు లోనవ్వడం అతి సహజమైన విశేషం. ఎవరైనా ఇటువంటి ఉద్వేగాలకు లోనుకాకపోతే వారిలో సహజ భావపరిణామం లోపించిందని నిర్ణయించవచ్చు.

తొలి ప్రేమానుభూతిని ఎలా అర్థం చేసుకోవాలి?

అప్పటివరకూ తన దుస్తులెంతగా మాసిపోయి వున్నాయో, తన జుట్టు ఎంతగా చెరిగిపోయిందో గమనించని యువకుడు ఒక్కసారిగా తన రూపం పట్ల అమితశ్రద్ధ కన్పరచుతాడు. తనను తాను అద్దంలో ఒకటికి రెండు సార్లు చూసుకొంటాడు. ఇంతవరకూ యువతులతో

స్వేచ్ఛగా సంభాషించిన అతను ఇప్పుడు అలా స్వేచ్ఛగా మాట్లాడడానికి సంకోచించు తాడు. అందమైన స్త్రీలఫోటోవేపు కన్నార్పకుండా గంటలతరబడి చూస్తాడు. తనకు పరిచయమైన యువతితో ఎక్కువకాలం గడపడానికి తపించిపోతుంటాడు. ఆ యువతిని తాను ప్రేమించుతున్నట్లు అర్థం చేసుకొంటాడు. ఆ ప్రేమను వ్యక్తం చేయవచ్చు లేదా వ్యక్తం చేయకపోవచ్చు. అతని ఆలోచనా ధోరణిలోను, ప్రవర్తనలోను ఖచ్చితమైన మార్పు చోటుచేసుకొంటుంది.

ప్రేమ భావనలు

అలాగే ఓ యువతి ఇంతవరకూ తన దుస్తుల్ని గురించి పెద్దగా పట్టించుకోదు. ఇప్పుడు తన అలంకరణ పట్ల తీవ్రమైన ఆసక్తి కన్పరచుతుంది. ఆకర్షణీయంగా కన్పించడానికై శతథా ప్రయత్నించుతుంది. తనతో చనువుగా మాట్లాడడానికి ప్రయత్నించుతున్న యువకుల రూపాన్ని ఆమె ఉహించుకొంటుంది. తన జుత్తును అత్యంత శ్రద్ధతో దువ్వుకొంటుంది. ముఖంపై వింత మార్పులు చోటుచేసుకొంటాయి. ఆ యువతి స్వతంత్రంగా ప్రవర్తించడానికి ప్రయత్నించుతుంది. తల్లి ఏమైనా నిర్దేశించబోతే తీవ్రంగా విసుక్కొంటుంది. తనపట్ల అధిక శ్రద్ధకన్పరచే యువకుడిని గురించి ఎక్కువగా ఆలోచించుతుంది. ఆ యువకుడిని తాను ప్రేమించుతున్నాననుకొంటుంది.

యవ్వన ప్రాంగణంలోకి అడుగిడిన యువతీ యువకులు ఇటువంటి అస్పష్టమైన ప్రేమభావనలో అనేకసార్లు తగుల్కొనడం జరుగుతుంది. కాని ఇది ప్రేమ కాదు. ప్రేమ అని వారు పొరపాటుబడుతుంటారు. యువతీ యువకులు ఇటువంటి లైంగిక ఉద్రేకాలకు, ప్రేరణలకు లోనవ్వడం అతి సహజమైన విశేషం. ఎవరైనా ఇటువంటి ఉద్వేగాలకు లోనుకాక పోతే వారిలో సహజ భావపరిణామం లోపించిందని నిర్ణయించవచ్చు.

మార్పులేకపోతే కంగారుపడాలి

చాలమంది తల్లితండ్రులు తమపిల్లలలో యవ్వన సహజ వాంఛలు తలెత్తడంచూసి కంగారుపడిపోతారు. ఏదో ఘోరం జరిగిపోతుందని తల్లడిల్లిపోతూ వారిని సవ్వమైన ధోరణికి మళ్ళించడమెలా అని మధనపడిపోతుంటారు. కాని ఈ మార్పులు చోటుచేసుకోకపోతే యువతీ యువకుల ప్రవర్తన చాల పేలవంగా, ఎబ్బెట్టుగా వుంటుంది.

యవ్వనంలోకి అడుగిడేవరకూ యువతీ యువకులు పొందే అనుభవాలన్నీ తమ కుటుంబ పరిధిలోనే వుంటాయి. ఆ తరువాత మాత్రమే వీరు మరొకరిపట్ల ఆకర్షణను, అభిమానాన్ని అనురాగాన్ని నెలకొల్పుకోకల్గుతారు. తమ కటుంబ పరిధిని అధిగమించి మరో వ్యక్తికి సన్నిహితం కావాలంటే మున్ముందుగా వీరు స్వతంత్ర వ్యక్తిత్వాన్ని సంతరించు కోవాలి. అంటే మానసిక పరిపక్వతను అలవరచుకోవాలి. యువతీ యువకులు ప్రేమాను భూతికి లోనవ్వడం, వారు పొందే మానసిక పరిపక్వతపైనే ఆధారపడి వుంటుందని గుర్తించాలి. స్వతంత్రంగా ప్రవర్తించగల అవకాశాన్ని యువతీ యువకులకు కల్పించాలి. అలాకాకుండా యుక్తవయస్కులను సైతం చిన్నపిల్లల్లా చూడబోతే వారు మానసిక పరిపక్వతను సంతరించుకో లేరు. తమలో చెలరేగే భావనలను సవ్యంగా వ్యక్తం చేయలేరు.